
## అమెరికాలో భారతీయ అంతరిక్ష నౌకల తయారీ యూనిట్

- అమెరికాలోని కొలరాడో రాష్ట్రంలో అంతరిక్ష నౌకలు, అంతరిక్ష ఆప్టిక్ సాధనాల తయారీకి ఒక యూనిట్‌ను నెలకొల్పబోతున్నట్లు బెంగళూరుకు చెందిన అంకుర సంస్థ దిగంతర ప్రకటించింది.
- కీలక, సరికొత్త సాంకేతికతలలో వ్యూహపరమైన భాగస్వామ్యం నెరపాలని భారత్-అమెరికా గతంలోనే నిశ్చయించాయి. దాని ఫలితమే కొలరాడోలో ఏర్పడనున్న దిగంతర యూనిట్. దీనిపై 10 లక్షల డాలర్ల పెట్టుబడి పెడుతుంది. కొలరాడో పభుత్వం కూడా 10 లక్షల డాలర్ల విలువైన ప్రోత్సాహకాలను అందిస్తుంది.
- అమెరికా వాయు సేన, అంతరిక్ష సేన, రక్షణ శాఖలకు కావలసిన సాధనాలను దిగంతర ఉత్పత్తి చేస్తుంది. అంతరిక్షం నుంచి నిఘా వేయడానికి, అంతర్జాతీయ గూఢచర్యానికీ కావలసిన ఆప్టిక్స్‌నూ తయారుచేస్తుంది.
- దిగంతర ఇటీవలే స్కాట్ అనే ఉపగ్రహాన్ని రోదసీలోకి ప్రయోగించింది.
- అంతరిక్షం నుంచి భూమిపై 5 సెంటీమీటర్ల నిడివి గల చిన్నచిన్న వస్తువులనూ చూడగల అత్యాధునిక ఎలక్ట్రో-ఆప్టికల్ సెన్సర్లు ఈ ఉపగహంలో ఉండి నిఘా, గూఢచర్యలకు తోడ్పడతాయి.

## భారతదేశం-ఈజిప్ట్ ప్రత్యేక దళాల సంయుక్త విన్యాసాలు సైక్లోన్-III



- రాజస్థాన్‌లోని మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఫిబ్రవరి 10న ప్రారంభమైన ఇండియా-ఈజిప్ట్ జాయింట్ స్పెషల్ ఫోర్సెస్ ఎక్సర్‌సైజ్ సైక్లోన్-III 3వ ఎడిషన్ ఫిబ్రవరి 23 వరకు జరిగాయి.
- ఈ విన్యాసాల్లో 25 మంది సిబ్బందితో కూడిన భారత దళానికి రెండు ప్రత్యేక బెటాలియన్ల దళాలు, 25 మంది సిబ్బందితో ఈజిప్టు దళానికి ఈజిప్ట్ ప్రత్యేక దళాల సమూహం, టాస్క్‌ఫోర్స్‌లు పాల్గొన్నాయి.
- ఎక్సర్‌సైజ్ 2వ ఎడిషన్ జనవరి 2024 లో ఈజిప్టులో జరిగింది. ఎక్సర్‌సైజ్ సైక్లోన్-III ను ఒక ఏడాది భారత్ నిర్వహిస్తే మరో ఏడాది ఈజిప్ట్ నిర్వహిస్తుంది.

**ప్రధాన లక్ష్యం:**

- ఇరుదేశాల మధ్య రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకోవడం, ఇరుదేశాలకు చెందిన ప్రత్యేక దళాల మధ్య పరస్పర అవగాహన, ద్వైపాక్షిక సహకారం పెంపొందించడంతో పాటు వ్యూహాత్మక సైనిక రిహార్సల్స్ ద్వారా పరస్పర చర్యలను మెరుగుపరచుకోవడం.
- ఈ విన్యాసాల ద్వారా అటవీ పాంతాల్లో జాయింట్ ఆపరేషన్లు చేపట్టడం, ఉగవాదుల శిబిరాలపై దాడులు వంటి అంశాలపై ప్రత్యేక దళాల నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, ఇరు సైన్యాల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడం
- ఈ విన్యాసాల్లో ప్రత్యేక ఆపరేషన్లకు ప్రణాళిక, పర్యవేక్షణ, ప్రత్యేక దళాల నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, ఆయుధాలు, పరికరాలు, ఆవిష్కరణలు, ఎత్తుగడల పై సమాచారాన్ని పంచుకోవడం వంటివి కీలకాంశాలుగా ఉన్నాయి.
- ఈ విన్యాసాల ద్వారా ఇరు దేశాలకు చెందిన సైనిక దళాల జీవన శైలి, సంస్కృతులను తెలుసుకొనేందుకు వీలు కలుగుతుంది. రెండు స్నేహపూర్వక దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతమయ్యేందుకు దోహదపడతాయి.

## ఇక్ హోర్ అశ్వత్థామ (నవల)కి సాహిత్య అకాడమీ అవార్డు 2024

- దివంగత చమన్ అరోరా, డోగ్రీ భాషలో రాసిన ఇక్ హోర్ అశ్వత్థామ చిన్న కథకి గాను సాహిత్య అకాడమీ అవార్డు 2024ను పకటించారు.
- ఇక్ హోర్ అశ్వత్థామ ఒక చిన్న కథా సంకలనం. ఇది మహాభారతంలోని అశ్వత్థామ పాత్ర గురించి చెబుతుంది.
- చమన్ అరోరా 1945లో జమ్మూ నగరంలో జన్మించారు. జమ్మూకశ్మీర్ విశ్వవిద్యాలయం నుంచి వ్యవసాయంలో పట్టభద్రుడయ్యాడు. 2003లో జిల్లా వ్యవసాయ అధికారిగా పదవీ విరమణ చేశారు.
- 1973లో డోగ్రీ భాషలో చిన్న కథలు రాయడం ప్రారంభించారు. వివిధ చిన్న కథలు, నాటకాలు, అనువాదాలు, ఒక టెలి-ఫిల్మ్‌ను పచురించారు.
- 2008 నుంచి 2013 వరకు సాహిత్య అకాడమీ డోగ్రీ సలహా బోర్డు సభ్యుడిగా ఉన్నారు.

**కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు:**

- కేంద్ర సాహిత్య అకాడమీ భారతీయ సాహిత్యాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని 1954లో స్థాపించింది.
- రాజ్యాంగం గుర్తించిన భాషలతో పాటు అకాడమీ పరిగణనలోకి తీసుకున్న మరికొన్ని భాషలు(ఇంగ్లీషు, రాజస్థానీ) కలిపి మొత్తం 24 భాషల సాహిత్యవేత్తలకు ప్రతి ఏటా ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తుంది.
- అవార్డు గ్రహీతలకు జ్ఞాపిక, శాలువాతో పాటు రూ.లక్ష నగదు బహుమతి అందజేస్తారు.
- సాహిత్యాన్ని అభివృద్ధి చేసేందుకు అకాడమీ ప్రకటించే ఇతర పురస్కారాలు:
- భాషా సమ్మాన్ పురస్కారం
- కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద బహుమతి
- కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కారం
- కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం

# రెట్టింపు శక్తితో.. కాలుష్య రహిత లక్ష్యంతో

## త్వరలో దేశంలోనే తొలి హైడ్రోజన్ రైలు

- ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్ కలిగిన భారతీయ రైల్వే 2030 నాటికి నికర శూన్య కర్బన ఉద్గారిణిగా మారాలని భారత్ పెట్టుకున్న లక్ష్యంలో భాగంగా త్వరలోనే దేశంలో తొలిసారి హైడ్రోజన్ రైలును తీసుకురానుంది. ఈ హైడ్రోజన్ రైలు ఇంజిన్‌ను భారత రైల్వేల పరిశోధన రూపకల్పన, ప్రమాణాల సంస్థ పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసింది.
- ప్రస్తుతం ఈ హైడ్రోజన్ రైలు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారవుతుంది. హర్యానాలోని జింద్ నుంచి సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో డిసెంబర్‌లో ట్రయల్ రన్ నిర్వహించనున్నారు.
- ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు భారతీయ రైల్వే తీసుకున్న కీలకమైన చొరవలో భాగం ఇది.
- 2025 నాటికి దేశవ్యాప్తంగా మొత్తం 35 హైడ్రోజన్‌తో నడిచే రైళ్లను ప్రవేశపెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది.
- **ప్రత్యేకత:** ఈ హైడోజన్ రైలు పూర్తిగా కాలుష్య రహితమైనది.
- ఈ రైలు ప్రపంచంలో ఉన్న హైడ్రోజన్ రైళ్ల కంటే అత్యంత పొడవుగా ఉంటుంది.
- భారత్ మొదటి హైడ్రోజన్ రైలును పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ రేక్‌లపై హైడ్రోజన్ ఇంధన కణాల రెట్రోఫిట్మెంట్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారు. రైల్వే రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ స్పెసిఫికేషన్లను సిద్ధం చేసింది. ఇప్పటివరకు కేవలం జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనాలు మాత్రమే హైడ్రోజన్ రైళ్లను ప్రారంభించాయి. ఇప్పుడు హైడ్రోజన్ రైలును ప్రారంభిస్తే భారత్ ఐదో దేశంగా నిలువనుంది.
- ప్రస్తుతం ఉన్న హైడ్రోజన్ రైళ్ల కంటే రెట్టింపు శక్తి: ప్రస్తుతం ఆయా దేశాల్లో ఉన్న హైడ్రోజన్ రైలు ఇంజిన్స్ గరిష్ఠంగా 500 నుంచి 600 వరకు హార్స్ పవర్‌ను సామర్థ్యాన్ని మాతమే కలిగి ఉన్నాయి. భారతీయ రైల్వే తీసుకురానున్న హైడోజన్ రైలు మాత్రం1200 వరకు హార్స్ పవర్ సామర్థ్యాన్ని మాత్రమే కలిగి ఉంటుంది.

**ఎలా ప్రయాణిస్తుంది:**

- హైడ్రోజన్ ఇంధన కణాలు (హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్స్) ఆక్సిజన్‌తో రసాయన చర్య జరిపి హైడ్రోజన్ వాయువును విద్యుత్తుగా మారుస్తాయి. ఈ విద్యుత్తుతో రైలు నడుస్తుంది. ఇందులో ఉప ఉత్పత్తులుగా వెలువడేవి నీరు, ఆవిరి మాత్రమే.



- అవసరమైన రసాయన ప్రకియల కోసం రైలుకు గంటకు సుమారు 40,000 లీటర్ల నీరు అవసరమవుతుంది. నీటి నిల్వ కోసం రైల్లో ప్రత్యేక ఏర్పాట్లుంటాయి. ఒకసారి ఫ్యూయల్ ట్యాంక్ నింపితే వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తుంది.
- ఈ హైడ్రోజన్ రైలు గంటకు గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. దీని శబ్దం కూడా చాలా తక్కువగానే ఉంటుంది.
- ఇందుకోసం కావాల్సిన హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్స్ బిగింపు, ఇతర సౌకర్యాల ఏర్పాటుపై రైల్వే శాఖ దృష్టి సారించింది. ఒక్కో రైలుకు సుమారుగా రూ.80 కోట్లు ఖర్చు అవుతుంది.

## కరెంట్ అఫైర్స్

## పారిస్ ఏఐ యాక్షన్ సమ్మిట్ 2025

- ఫిబవరి 10, 11 తేదీల్లో పారిస్‌లోని గ్రాండ్ పలైస్ వేదికగా జరిగిన పారిస్ ఏఐ యాక్షన్ సమ్మిట్ 2025కి ఫ్రాన్స్ అధ్యక్షత వహించగా...భారత్ కో-ఆర్గనైజర్(సహాధ్యక్షత)గా వ్యవహరించింది.
- ఈ సమ్మిట్‌లో ప్రపంచ నాయకులు, ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామికవేత్తలు ఏఐ భవిష్యత్తు గురించి, ఏఐని ఉపయోగించాల్సిన తీరు గురించి చర్చించారు.

**ముఖ్యాంశాలు:**

- కృతిమ మేధ(ఏఐ) కోసం ప్రపంచ విధానం: కృతిమమేధ పై విశ్వాసం, పారదర్శకత, నిష్పాక్షికత పెంపొందేందుకు, మానవీయ విలువలు, విశ్వాసం పెంపునకు, ముప్పుల పరిష్కారానికి ఉపయోగపడే విధంగా కృతిమ మేధ(ఏఐ) కోసం సమగ్రమైన ప్రపంచ విధానాన్ని రూపొందించాలని ఇందుకు సమష్టిగా ప్రపంచ దేశాలు కృషి చేయాలని ప్రధాని మోడీ ఈ సదస్సులో పేర్కొన్నారు.
- ప్రస్తుతకాలంలో అతివేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రాజకీయ, ఆర్థిక, భద్రత, సమాజం వంటి అన్ని రంగాల్లో దీన్ని ఉపయోగించేలా విధానాలను తీసుకురావాలని ఈ సదస్సులో నిర్ణయం తీసుకున్నారు.
- ఈ సమ్మిట్ ప్రధాన లక్ష్యం: ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి ఊహించని స్థాయిలో జరుగుతుండటంతో దాని ముప్పులను తగ్గిస్తూ, ప్రయోజనాలను సమర్థవంతంగా ఉపయోగించుకునేందుకు మార్గదర్శకాలను రూపొందించారు.
- 2022లో ఏఐ ప్రారంభమైనప్పటి నుంచి అనేక పరిశ్రమలకు విస్తరించింది. హెల్త్‌కేర్ నుంచి ఫైనాన్స్ వరకు అన్ని రంగాలు ఏఐ టూల్స్ ఉపయోగించుకుంటున్నాయి. అయితే ఏఐ టెక్నాలజీతో మేలు కంటే ముప్పే ఎక్కువగా ఉందని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లు ప్రధానంగా సేఫ్టీ, నాన్-బైండింగ్ అగిమెంట్స్‌పై దృష్టి సారించాయి.
- 2023లో యూకేలో జరిగిన ఏఐ సమ్మిట్‌లో 28 దేశాలు ఏఐ ప్రమాదాలను నియంత్రించేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించాయి. ఆ తర్వాత దక్షిణ కొరియాలో జరిగిన సమ్మిట్ కూడా ఆ కృషిని బలోపేతం చేసింది.
- పారిస్ ఏఐ సమ్మిట్‌లో కేవలం ఏఐ భద్రత మాతమే కాదు, ఏఐ నైతికత, పర్యావరణ అనుకూలత, సామాజిక ప్రభావం వంటి అంశాలపై ప్రత్యేక చర్చ జరిగింది.
- డేటా ఫర్ డెవలప్‌మెంట్-బిల్డింగ్ ఏఐ ఇన్ ది గ్లోబల్ సౌత్: ఈ సమ్మిట్‌లో ప్రభుత్వేతర సంస్థలైన ఏఐ 4 ఇండియా, సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ అండ్ గవర్నెన్స్ కలిసి సంయుక్తంగా డేటా ఫర్ డెవలప్‌మెంట్: బిల్డింగ్ ఏఐ ఇన్ ది గ్లోబల్ సౌత్' అనే పేరిట కీలకమైన ప్యానెల్ డిస్కషన్స్ నిర్వహించాయి.

**సదస్సులో మోదీ పేర్కొన్న ముఖ్యాంశాలు**

- ఉద్యోగాలు, నైపుణ్యాలు: టెక్నాలజీ వల్ల పాత ఉద్యోగాలు పోతాయి, కానీ కొత్త ఉద్యోగాలు వస్తాయి. ఈ మార్పులకు అనుగుణంగా యువత నైపుణ్యాలను పెంచుకోవాలని, కొత్త నైపుణ్యాలను పొందడంపై దృష్టి పెట్టాలి.
- సాంకేతిక వృద్ధి: ఏఐ మన పొలిటికల్, ఆర్థిక, భద్రతా, సమాజ రంగాలను మరింత మెరుగుపరుస్తుంది, ప్రత్యేకంగా విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో ఏఐ టెక్నాలజీ సామాజిక ప్రయోజనాలు చేకూర్చగలదు.
- భారతదేశంలో ఏఐ వినియోగం: భారతదేశం అనేక డిజిటల్ మౌలిక వసతులను ఏర్పాటు చేసి, ఏఐ అప్లికేషన్లను అభివృద్ధి చేస్తుంది. 140 కోట్ల మందికి సేవలు అందించేందుకు, లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌ని కూడా అభివృద్ధి చేయడం జరుగుతుంది.
- ఓపెన్ సోర్స్ ఏఐ: ప్రజావిశ్వాసం, పారదర్శకత పెంచడం కోసం ఓపెన్ సోర్స్ ఏఐ వినియోగానికి సంబంధించి ప్రపంచ మార్గదర్శకాల రూపకల్పన అవసరం.
- జాతీయ ఏఐ మిషన్: నేషనల్ ఏఐ మిషన్‌లో భారతదేశం తన అనుభవాన్ని ప్రపంచంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. జీ20 దేశాల సహకారంతో, ఏఐ వాడకం బాధ్యతాయుతంగా ఉండాలి.
- భారత్‌లో తదుపరి ఏఐ యాక్షన్ సమ్మిట్: ప్రధాని మోదీ తదుపరి ఏఐ యాక్షన్ సమ్మిట్‌ను భారతదేశంలో నిర్వహించాలని ప్రతిపాదించారు.
- విశ్వవ్యాప్త ఏఐ భాగస్వామ్యం: ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో కలిసి, ఏఐ ఫౌండేషన్, సుస్థిర ఏఐ మండలి ఏర్పాటు చేయాలని సదస్సు నిర్ణయం తీసుకుంది. దక్షిణాది దేశాల అవసరాలు, ఆందోళనలు కూడా గుర్తించి వాటిని ఈ చర్చల్లో చేర్చాలని సూచించారు.

## అంతరిక్ష ప్రయోగాలకు స్వదేశీ మైక్రోప్రాసెసర్

- మేక్ ఇన్ ఇండియాలో భాగంగా అంతరిక్ష ప్రయోగాలకు ఉపయోగపడే స్వదేశీ మైక్రోప్రాసెసర్(సెమీకండక్టర్ చిప్)ను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), ఐఐటీ మద్రాస్ (ఐఐటీఎం) రూపొందించాయి.
- ఈ చిప్‌ను ఆర్ఐఎస్‌సీవీ కంట్రోలర్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ (ఐఆర్ఐఎస్)గా వ్యవహరిస్తున్నారు. కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్స్‌లో, అంతరిక్ష ప్రయోగాల్లో ఉపయోగపడే ఈ చిప్‌ను ఐఐటీఎం డైరెక్టర్ వి.కామకోటి నేతృత్వంలో శక్తి మైక్రోప్రాసెసర్ పాజెక్టు కింద అభివృద్ధి చేశారు.
- ఐఐటీఎంలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ అనుబంధమైన ప్రతాప్ సుబ్రహ్మణ్యం సెంటర్ ఫర్ డిజిటల్ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూర్ హార్డ్‌వేర్ ఆర్కిటెక్చర్ (పీఎస్‌సీడీఐఎస్‌హెచ్‌ఏ)లో చిప్ రూపకల్పన ప్రక్రియను పూర్తి చేశారు.
- 64 బిట్ ఆర్ఐఎస్‌సీవీ ఆధారిత కంట్రోలర్‌ను రూపొందించాలన్న తిరువనంతపురంలోని ఇస్రో ఇనర్షియల్ సిస్టమ్స్ యూనిట్ (ఐఐఎస్‌యూ) ప్రతిపాదన మేరకు ఐఐటీఎం ఈ చిప్‌ను అభివృద్ధి చేసింది.
- ఇస్రో భవిష్యత్‌లో చేపట్టే మిషన్స్‌లో ఉపయోగించే సెన్సర్లు, ఇతర వ్యవస్థలకు సరిపోయేలా ఇది పనిచేయనుంది.
- 2018లో రిమో, 2020లో మౌషిక్ తర్వాత శక్తి శ్రేణిలో ఐరిస్ మూడో చిప్.
- దీన్ని చండీగఢ్‌లోని ఎస్‌సీఎల్‌లో ఫ్యాబ్రికేట్ చేసి ఐఐటీఎంలో విజయవంతంగా బూటింగ్ చేశారు. చిప్ డిజైన్, ఫ్యాబ్రికేషన్, ప్యాకేజింగ్, మదర్‌బోర్డ్ డిజైన్.. ఇలా ప్రతి ప్రక్రియ భారత్‌లోనే పూర్తయింది.
- డిజిటల్ ఇండియా ఆర్ఐఎస్సీ-వి చొరవ కింద ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ శక్తి ప్రాజెక్టుకు మద్దతు ఇస్తుంది.




**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్


## విద్య, ఉద్యోగ సమాచారం

### అసిస్టెంట్ కమాండెంట్లు..

**సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్‌లో (ఏసీ) ఎగ్జామినేషన్-2025 నోటిఫికేషన్‌ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) విడుదల చేసింది.**

- సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (అసిస్టెంట్ కమాండెంట్)-2025 ఎగ్జామినేషన్
- **మొత్తం ఖాళీలు:** 357
- **పోస్టులు:** అసిస్టెంట్ కమాండెంట్
- **దళాల వారీగా ఖాళీలు:** బీఎస్ఎఫ్-24, సీఆర్‌పీఎఫ్-204, సీఎస్ఐఎఫ్-92, ఐటీబీపీ-4, ఎస్ఎస్‌బీ-38
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 25
- **వెబ్‌సైట్:** https://upsc.gov.in

### రైట్స్ లిమిటెడ్‌లో..

**ప్రభుత్వ సంస్థ రైట్స్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 24
- **పోస్టులు:** సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 19
- **వెబ్‌సైట్:** www.rites.com

### ఐటీఐ లిమిటెడ్‌లో...

**బెంగళూరులోని ఐటీఐ లిమిటెడ్‌లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 41
- **పోస్టులు:** అడిషనల్ జనరల్ మేనేజర్, డీజీఎం, చీఫ్ మేనేజర్, మేనేజర్, ఏఈఈ, డిప్యూటీ మేనేజర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 16
- **వెబ్‌సైట్:** https://itiltd.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్-డి : ఉద్యమచరిత్ర, ఇంటర్ సివిక్స్ మోడల్ పేపర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# Inter 2nd year Commerce model paper

Time:3hrs. Marks: 100

## SECTION-A

**I. Answer ANY TWO of the following questions. 2x10=20**

1. What is SEBI ? Explain it's functions and powers .
2. Define Entrepreneur? Explain its Characteristics.
3. What are the principles of Management?

## SECTION-B

**II. Answer ANY FOUR of the following questions. 4X5=20**

4. Differentiate between Primary Market and Secondary Market.
5. What do you mean by Bull and Bears.
6. Explain the features of Internet Banking.
7. Explain the function of Insurance.
8. How the special support is extended by the Govt of Telangana to the SC/ST entrepreneurs in our state.
9. Explain the principles of Directing

## SECTION-C

**III. Answer ANY FIVE of the following questions. 5×2 =10**

10. Define Money Market ?
11. what is Credit Card ?
12. ATM.
13. Endoment Policy
14. What is Innovation ?
15. Hawkers and Pedlars.
16. Define Warehouse.
17. POSDCORB

## SECTION-D

**IV. Answer the following question. 1X20=20**

18. Ram and Rahim are partners sharing profits and losses in the ratio of 3:2 respectively- The balance sheet and as on 31-3-2020 was as follows.

| Liabilities | Amount | Assets | Amount |
|---|---|---|---|
| Sundry creditors | 15,000 | Cash | 10,000 |
| Bills payable | 10,000 | Debtor's | 30,000 |
| Outstanding expenses | 5,000 | | |
| General Reserve. | 20,000 | Stock | 15,000 |
| Capitals | | Furniture | 10,000 |
| Ram | 30,000 | Buildings | 35,000 |
| Rahim | 20,000 | | |
| | **100,000** | | **100,000** |

On 1st April, 2020 they decided to admit Mr. Rabort for 1/5th share in profits. The terms of admission are:

a) He has to bring Rs. 20,000 towards capital and Rs.10,000 towards good will in cash.
b) Furniture is to be depreciated by Rs. 1000
e) Create a provision of Rs.1500 for Bad debts.
d) Appreciate the Value of Buildings by Rs. 5,000 Give necessary Ledger accounts and Opening Balance sheet of new firm.

## SECTION-E

**V. Answer ANY ONE of the following question 1X10=10**

19. On1st January 2021 " Ravi of Hyderabad consigned goods Value Rs. 30,000 to" Karan" of karimnagar .Ravi paid cartage and other expenses Rs.2000. On 31st March 2021 Karan sent account sales with the following information.

a) 50% of the goods sold for Rs. 25,000.
b) Karan incurred expenses Rs. 1,750.
c) Karan entitled to receive commission@6% on Sales.

Bank draft was enclosed for the balance due. Prepare necessary ledger account in the book of Ravi.

20. From the following Receipts and payments account and other details of "Laharika charitable "trust Prepare. Income and Expenditure. account for the year ended 31-3-2020.

| Receipts | Amount | Payments | Amount |
|---|---|---|---|
| To Opening Balance | 26,450 | By salaries (including ₹400 for 2018-19) | 8000 |
| To Subscriptions (Including 750 for 2018-2019) | 21,250 | By Telephone charges | 800 |
| | | By printing | 600 |
| | | By travelling | 650 |
| To Life membership fee | 1,300 | By Rent | 5400 |
| To interest on investment | 1,000 | By books | 5000 |
| To Donations | 10,000 | By charities | 5000 |
| | | By Balance c/d | 34550 |
| | **60,000** | | **60,000** |

**Additional information:**

a) Subscriptions received in advance Rs.1500
b) Outstanding rent Rs.450
c) The Value of investments Rs.40,000 and rate of interest is 3%
d) Donations are received for prizes: to be awarded by the Trust.



## SECTION-F

**VI. Answer ANY TWO of the following questions 2x5=10**

21. What are the features of Computerized Accounting?
22. Explain the differences between Receipts and Payment A/c and Income and Expenditure A/c.
23. Vardhan purchased Furniture on 1st April 2017 for Rs. 70,000. Depreciation is provided at the rate of 10%. Under straight line method on 31st March 2020 the scrap of the furniture was sold for Rs. 55,000 Prepare furniture a/c.

24. From the following information prepare the receipts and payments accounts of Hyderabad cricket club, for the year ending 31-03-2020.

| | |
|---|---|
| Bank Balance | 2000 |
| Cash Balance | 3000 |
| Subscriptions | 16000 |
| Entrance fees | 5000 |
| Salaries | 8,650 |
| Rent Paid | 4500 |
| Furniture Purchased | 9200 |
| Cricket bats & balls | 5300 |
| Life membership fee | 7500 |
| Electricity charges. | 2800 |
| Postage | 1750 |
| Cash in hand at close | 2000 |

## SECTION-G

**VII. Answer ANY FIVE of the following questions. 5x2=10**

25. What is Diminishing Balance Method ?
26. Delcredery commission
27. Revenue Expenditure
28. Define donations.
29. Good will
30. What is password ?
31. Spread sheet
32. 'A' and 'B' are Partners sharing profits and Losses in the ratio of 3:2. They decided to admit Mr.C for 1/5 th share in profit. Calculate new profit sharing Ratio of A, B and C.




**Ch. Sadanandam**
**Senior Faculty**
**Godavarikhani**


## ఉమ్మడి జాబితా




- రాజ్యాంగం ప్రారంభంలో ఈ జాబితాలో 47 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 52 అంశాలున్నాయి. ఈ జాబితాలోని ఎంట్రీ నంబర్స్ 11ఎ న్యాయపాలన, సబ్ ఆర్డినేట్ కోర్టుల వ్యవస్థీకరణ, 17ఎ అడవులు, 17బి వన్యప్రాణుల సంరక్షణ, 20ఎ జనాభా నియంత్రణ, కుటుంబ నియంత్రణ, 25 సాధారణ విద్య, సాంకేతిక విద్య, 33ఎ తూనికలు కొలతలు.
- పై అన్ని అంశాలను 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉమ్మడి జాబితాలోకి చేర్చారు. అందువల్ల ఉమ్మడి జాబితాలోని అంశాలు 47 నుంచి 52 కు పెరిగాయి. ఉమ్మడి జాబితాలోని అంశాలపై పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు చట్టాలు చేయవచ్చు. అయితే కేంద్ర శాసనానికి రాష్ట్ర శాసనానికి మధ్య వైరుధ్యం ఏర్పడితే కేంద్ర శాసనానికే ఆధిక్యత ఉంటుంది.